

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 29 డిసెంబర్ 2024 8 పేజీలు


## ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా

# "సూర్య" ముందడుగు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- సూర్య దినపత్రిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించిన కేంద్రమంత్రి







2లో



కరీంనగర్‌లో ఆవిష్కరణ చేసిన అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్



పెద్దపల్లిలో ఆవిష్కరణ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ డి వేణు

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ..



రాజన్న సిరిసిల్లలో ఆవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



2లో

జగిత్యాలలో ఆవిష్కరణ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

## ఏసిబి వలలో మరో

# అవినీతి చేప

- లంచం తీసుకుంటూ పట్టుబడ్డ డిప్యూటీ తహశీల్దార్

సూర్య, హుజురాబాద్/ శంకరపట్నం



ఏసిబి వలలో మరో అవినీతి చేప దొరికింది. ఒక రైతు వద్ద నుండి నాలా మార్పు కోసం శంకరపట్నం మండలం డిప్యూటీ తహశీల్దార్ మల్లేశం 6000 రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు శనివారం పట్టుకున్నారు. వివరాలలోకి వెళ్తే.... శంకరపట్నం మండలం ఎరడపల్లికి గ్రామానికి చెందిన ఓ రైతు తన భూమిని నాలా కన్వర్షన్ కోసం డిప్యూటీ తహశీల్దార్ మల్లేశం ను అనుమతులు కోరగా పని కావాలంటే తప్పనిసరిగా లంచం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసిబి అధికారులను సంప్రదించాడు. శనివారం ఏసిబి డీఎస్పీ రమణ మూర్తి ఆధ్వర్యంలో ఏసిబి అధికారులు రైతు నుండి 6000 రూపాయల డబ్బును లంచంగా డిప్యూటీ తహశీల్దార్ మల్లేశం తీసుకోగా వెంటనే అతడిని ఏసిబి అధికారులు పట్టుకున్నారు. సమగ్ర విచారణ అనంతరం అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచనున్నట్లు ఏసిబి డిఎస్పి రమణ మూర్తి తెలిపారు.

### ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా

# " సూర్య " ముందడుగు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా సూర్య దినపత్రిక తన వారసత్వాన్ని కొనసాగిస్తూ ముందుకు కొనసాగుతుందని, దానిని కొనసాగించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం కరీంనగర్‌లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్–2025 ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని లోపాలను ప్రజలకు ప్రభుత్వం చేయాల్సిన పనులను పత్రికలో వార్తలుగా రాస్తూ సూర్య దినపత్రిక ముందుకు సాగుతుందన్నారు. అదే ఒరవడిని



కొనసాగిస్తూ మిగతా పత్రికలకు ఆదర్శంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా వారి అభివృద్ధి కోసం సూర్య దినపత్రిక తన వార్తల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళు_న్న కృషి అభినందనీయమన్నారు. ఇదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ పత్రిక ఉన్నత స్థానానికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఇన్చార్జి, బ్రాంచ్ మేనేజర్ బోనాల వెంకటేష్, హుజురాబాద్ ఆర్సి ఇంచార్జ్ పరాంకుశం కిరణ్ కుమార్, మానకొండూర్ రిపోర్టర్ గణేష్, వీనవంక రిపోర్టర్ రజాక్, ఫోటోగ్రాఫర్ రంజిత్, తిమ్మాపూర్ రిపోర్టర్ శాంతి కుమార్, కొత్తపల్లి రిపోర్టర్ రాజశేఖర్, హుజురాబాద్ రూరల్ రిపోర్టర్ హరిప్రసాద్, డెస్క్ ఇంచార్జ్ జనార్ధన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ (2025)ను శనివారం తన కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల వాస్తవ సమస్యలను పత్రికలు అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని సూర్య పత్రిక ఆ మంచి సాంప్రదాయాన్ని కొనసాగిస్తుండడం అభినందనీయమని అన్నారు. నేటి మారుతున్న కాలంలో



పోటీ ప్రపంచంలో తట్టుకొని మంచి వార్తలను ఇస్తూ ప్రజలకు చేదోడువాదోడుగా ఉంటున్న సూర్య దినపత్రిక అదే పద్ధతి కొనసాగించాలని ఆమె అన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సూర్య బ్యూరో ఇంచార్జ్, బ్రాంచ్ మేనేజర్ బోనాల వెంకటేష్, హుజురాబాద్ ఆర్సి ఇంచార్జ్ పరాంకుశం కిరణ్ కుమార్, డెస్క్ ఇంచార్జ్ జనార్ధన్, మహేష్, మానకొండూర్ రిపోర్టర్ గణేష్, వినవంక రిపోర్టర్ రజాక్ ఫోటోగ్రాఫర్ రంజిత్, తిమ్మాపూర్ రిపోర్టర్ శాంతి కుమార్, కొత్తపల్లి రిపోర్టర్ రాజశేఖర్, హుజురాబాద్ రూరల్ రిపోర్టర్ టి.హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లీబిడ్డలకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి

**- గర్భిణీలు, బాలింతల వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి**
**- వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలు**
**- మాత,శిశు ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సిబ్బంది సమయపాలన పాటిస్తూ తల్లీ బిడ్డలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రికి వచ్చేవారి వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంసీహెచ్(మాతా శిశు ఆరోగ్య కేంద్రం)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలు కలియ తిరుగుతూ వసతులు పరిశీలించారు. ఆరోగ్యశ్రీ, గైనిక్ వార్డు, ఏఎన్ సీ–2, స్కానింగ్ రూమ్, టిఫా స్కానింగ్ రూమ్, ల్యాబ్, లేబర్ రూమ్, ఐసీయూ, ఆపరేషన్ థియేటర్, మెటర్నటీ వార్డులు ఇంక్యుబేటర్‌లో ఉండే చిన్నారుల ఎస్ఎన్ సీయూ బ్లాక్‌ను సందర్శించారు. ఆయా విభాగాల రిజిస్టర్లు



పరిశీలించి అందిస్తున్న వైద్య సేవలు, వార్డుల్లో ఉన్న గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల వివరాలు తెలుసుకున్నారు. ఎంసీపీ కార్డులో అన్ని వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నెలల వారీగా జరుగుతున్న స్కానింగ్ వివరాలు, ల్యాబ్ పరీక్షల వివరాలు కలెక్టర్ తెలుసుకున్నారు. మెటర్నిటీ వార్డులో బాలింతలతో మాట్లాడారు. వైద్యం మంచిగా అందుతుందా? ఏవైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని సూచించారు. చిన్నారులను ఉంచే ఇంక్యుబేటర్ రూమ్ (ఎస్ఎన్ సీ యూ బ్లాక్) వద్దకు వెళ్లి పలు వివరాలు తెలుసుకున్నారు. ప్రసవాల సంఖ్య పెంపునకు చర్యలు తీసుకోవాలన్నారు. హై రిస్క్ గర్భిణీలను కూడా జాయిన్ చేసుకోవాలని సూచించారు. తల్లీ బిడ్డ ఆరోగ్యం ముఖ్యమని.. వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

**- మరమ్మతులుంటే చేయించండి..**

మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని.. వెంటనే పరిష్కరిస్తానని సిబ్బందికి సూచించారు. ఏసీలు అన్నీ పనిచేసేలా చూడాలన్నారు. అవసరమైన మరమ్మత్తులు చేయించుకొని, వైద్య పరికరాలు సమకూర్చుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని ఇన్చార్జి ఆర్ఎంవో నవీనకు చెప్పారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్, పల్మనాలజిస్ట్ నరేందర్, డాక్టర్లు జ్యోతి, సుహాసిని, నర్సింగ్ సూపరింటేడెంట్ సరిత తదితరులు ఉన్నారు.





## ఉచిత పశు వైద్య శిబిరం

**3సూర్య -కోరుట్ల రూరల్**

జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని సంగెం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు గర్భకోశ వ్యాధుల పట్ల సహాయ సంచాలకులు డాక్టర్ నరేష్‌అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ షాదుల్లా, గోపాల మిత్రులు మోహన్, బైర శ్రీనివాస్, దశరథం ,రామ్ రెడ్డి రైతులు బోలుమల్ల నరేష్,



శంకర్ గౌడ్, భూమయ్య, రాజేందర్, భూమ రెడ్డి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్‌ను శనివారం పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ డి వేణు, రామగుండం కమిషనరేట్ అడ్మిన్ డిసిపి రాజు, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, మంథని ఆర్సి రిపోర్టర్ వాసు గౌడ్, మండల రిపోర్టర్ లు లక్ష్మణ్, శ్రీనివాస్, భాస్కర్, కృష్ణారెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

## పత్రికలు ప్రజా గొంతుకను బలంగా వినిపించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజా గొంతుకను బలంగా వినిపించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచేవి పత్రికలే అన్నారు. సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా అర్హులైన వారికి కృషి చేయాలని ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు సూర్య దినపత్రిక విలేఖరులు రచ్చ మధు, జలగం అనిల్ రావు, భీమనాతిని శ్రీనివాస్, మల్లేశం, బాబు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో మీడియా పాత్ర కీలకం

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



శాంతి భద్రతల పరిరక్షణలో మీడియా పాత్ర కీలకమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభిప్రాయ పడ్డారు. జిల్లా కేంద్రంలోని డిపివో కార్యాలయంలో శనివారం సూర్య దినపత్రిక క్యాలెండర్ 2025 ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలు గుర్తించి వాటిని అధికారులకు చేరేలా కథనాలు రాసి సమాజంలో సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న మీడియా ప్రతినిధులు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు టివి సూర్యం, చీటి శ్రీనివాస్ రావు, మదన్ మోహన్, సంపూర్ణ చారి, సూర్య విలేఖరులు గుర్రం చంద్ర శేఖర్, వాసరి రవి, శేఖర్, పాత్రికేయులు రాజేందర్ రెడ్డి, రాజేష్, సిరిసిల్ల వేణుగోపాల్, ఎండి జహీర్, షఫీ, ఫసల్, ఇక్రామ్, ఇర్ఫాన్, అహ్మద్, హైదర్, రాజ్ కుమార్, కదర్ల రంజిత్, గాజుల మహేష్, గాజుల శ్రీనివాస్, సామ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానికి ఘన నివాళి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ & అర్బన్ మండల మహిళ సమాఖ్య సభ్యులు, సెర్ప్ సిబ్బంది మండల ఐకేపీ సమావేశ మందిరంలో స్వర్గీయ భారత మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు చేసిన ఆర్థిక సంస్కరణలు చేసి భారత దేశ ఆర్థిక వ్యవస్థ గట్టి పునాదులు వేసినారని,జాతీయ ఉపాధి హామీ రూప కల్పన చేసి నేడు ఎందరో గ్రామీణ పేదలకు అండగా నిలబడిందని, గ్రామీణాభివృద్ధి లో కిలక భూమిగా ఉందని కొనియాడారు. ఎపియం వి.గంగాధర్, సి.సి.లు విద్యాసాగర్, రవీందర్, గంగారాం, శ్రీనివాస్,రూరల్, అర్బన్ మండల సమాఖ్యల అధ్యక్షురాళ్లు మారు సత్తవ్వ, దేశావేని గంగ భవాని, ఓబీ సభ్యులు శ్రీలత, జమున, సునీత, భారతి, ఆయా గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు, సిబ్బంది పద్మ, సురేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 29 డిసెంబర్ 2024




# ఆన్ లైన్ ద్వారా అధికారుల సెలవులు

## - జనవరి ఒకటి నుంచి అమలు - అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జనవరి 1 నుంచి ఆన్ లైన్ ద్వారా అధికారులు సెలవు దరఖాస్తులు సమర్పించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఈ హెచ్ ఆర్ ఎం పోర్టల్ ద్వారా సెలవు మంజూరు దరఖాస్తుల నమోదుపై ఉద్యోగులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ సెలవు దరఖాస్తులను నూతన సంవత్సరం నుంచి ఆన్ లైన్ పోర్టల్ https://e-hrms.gov.in ద్వారా మాత్రమే సమర్పించాలని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు తమ పరిధిలోని ఈ-ఆఫీస్ లాగిన్ ఐడి వినియోగించుకుని ఉద్యోగుల జాబితా, వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ 'ఆది' ప్రత్యేక కృషి

**- రూ.7 లక్షల ఎల్వోసీల మంజూరు**

**సూర్య వేములవాడ**

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలువురుకి అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు. కోనారావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన ఎం శిరీష అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ. 2 లక్షల 25 వేలు, గంభీరావుపేట దమ్మన్నపేట గ్రామానికి చెందిన గాదం ప్రిన్సికు 1 లక్ష 50 వేలు, జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన చెందిన వి.రమకు 1,50,000, ముత్తయ్యకు 1,75,000 రూపాయలు మంజూరి చేయించారు. ఎల్ఓసీల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటు

**సూర్య కోనరావుపేట**



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా అన్నారు. శనివారం కోనరావుపేట మండల కేంద్రంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయాలు చేసిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆర్.బి.ఐ గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా 2004 నుంచి 2014 వరకు భారత దేశ ప్రధానిగా సుదీర్ఘకాలం సేవలు అందించారని, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, జాతీయ ఆరోగ్య మిషన్ వంటి పథకాలను చేపట్టి దేశ ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయారన్నారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. దేశంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశ అభివృద్ధికి నిరంతరం వారు కృషి చేశారని వారి సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, అజీమ్, లింబయ్య, వాల్య నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గొట్టే రుక్మిణి, గోపాల్, నందు గౌడ్, నాయకులు పల్లె రవీందర్ రెడ్డి, మానుక సత్యం, లక్ష్మారెడ్డి, శ్రీధర్, బొర్ర రవీందర్, గొట్టే శంకర్, రాస రవీందర్ రెడ్డి, అతికం శ్రీనివాస్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి మంజూరు

**సూర్య కోనరావుపేట**


VEMULA SRINIVASULU, LLM., MBA., O.S.D. TO CHIEF MINISTER GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr.No.13486/CMRF-LOC/2024, Dated:28-12-2024

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI, Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt:22-12-2024

The Hon'ble Chief Minister desires that the treatment of Smt M. Shirisha, C/O Sri M. Shanti Prasad, H.no.11-23, Nimmapalle, Konaraopet, to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,25,000/-(Rupees Two Lakh Twenty Five Thousand Only) to undergo Cardiology.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI, Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Smt M. Shirisha, C/O Sri M. Shanti Prasad, H.no.11-23, Nimmapalle, Konaraopet.

కోనరావుపేట మండలం నిమ్మపెల్లి గ్రామానికి చెందిన శిరీషకు అనారోగ్య సమస్యలతో అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎల్ఓసి మంజూరు చేయించారు. నిమ్స్ హాస్పిటల్ వైద్య సిబ్బందితో మాటాడి బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వం నుండి రూ.2 లక్షల 25 వేలు ఆర్థిక సహాయంగా వైద్య ఖర్చులకు ఎల్ఓసీ మంజూరు చేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించిన విశ్వసారథి

**సూర్య వీణవంక**



ఎన్ని ఆటంకాలు ఎదురైనా అనుకున్నదే తడవుగా మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించి అందర్నీ హౌరా అనిపించారు వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామవాసి. వివరాల ప్రకారం నర్సింగాపూర్ గ్రామంలో ఆర్ఎంపి వైద్యం చేస్తున్న కె. సమ్మయ్య కుమారుడు కొక్కుల విశ్వసారథి ఇటీవల విడుదల చేసిన గ్రూప్ -4లో స్టేట్ ర్యాంక్ -218 సాధించి జూనియర్ సిసిఎల్ఏ విభాగంలో అసిస్టెంట్ (రెవెన్యూ) ఉద్యోగం సాధించాడు. విశ్వ సారథి ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డికి

**- సీ పీ ఐ ఘన నివాళి**

**సూర్య వములవాడ**



వేములవాడ నియోజకవర్గ సీపీఐ పార్టీ ఇంచార్జి కడారి రాములు ఆధ్వర్యంలో కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి 45వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇందుర్తి ఎమ్మెల్యేగా, హుస్నాబాద్ ఎమ్మెల్యేగా, కరీంనగర్ ఎంపీగా, రాజ్యసభ సభ్యుడిగా బద్దం ఎల్లారెడ్డి గెలిచారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపిచ్చి, పేద ప్రజలకు, రైతులకు వేల ఎకరాల భూములు పంచిన ఘన చరిత్ర కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డిదని కొనియాడారు. ఆయన పోరాటాలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ సీపీఐ పట్టణ కార్యదర్శి గాజుల పోశెట్టి, ఎల్ల దేవరాజు, శ్రీరాముల నర్సయ్య, కోరేపు క్రాంతి, ఎడవెల్లి శ్రీను, పెంట మల్లయ్య, నాగిని శ్రీనివాస్ తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో ఎస్బిహెచ్ సర్కిల్ చీఫ్ జెనరల్ మేనేజర్ రాజేష్ కుమార్

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శనివారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జెనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వారికి వేదోక్త ఆశీర్వాదం చేశారు. ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట శ్రీకాంత్ చారి, ఎన్ రాజేందర్, ఆలయ, బ్యాంకు సిబ్బంది ఉన్నారు.

# డిసెంబర్ 30న పట్టభద్రుల, టీచర్స్ ఓటర్ తుది జాబితా ప్రకటన

**- ఆర్డీవో ఎస్ రాజేశ్వర్**

**సూర్య వేములవాడ**



వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల నేతలతో వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్ రాజేశ్వర్ సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటరుగా నమోదు చేసుకున్న పట్టభద్రుల, టీచర్స్ ఓటరు తుది జాబితాను డిసెంబర్ నెల 30న ప్రకటించబడునని ఆర్డీఓ తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు జాబితాను జనవరి 6న ప్రకటించబడునన్నారు. ఇట్టి సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పొలాస నరేందర్, మైలారము రాము, పిన్నింటి హన్మాండ్లు, సిహెచ్ రామస్వామి గౌడ్, తహశీల్దార్ మహేశ్వర్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పొలం బాట

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 8,9,10 తరగతుల విద్యార్థులు శనివారం గ్రామంలో పొలం బాట పట్టారు. పాఠ్యాంశ బోధనలో భాగంగా విద్యార్థులు క్షేత్రస్థాయిలో పొలాల ను సందర్శించి నాటు వేయడం, కలుపు తీయడం తదితర వ్యవసాయ పద్ధతులు, పనిముట్లు ఉపయోగించి చేసే వ్యవసాయ పద్ధతులను తెలుసు కున్నారు. అంతేకాకుండా పంట మార్పిడి, మిశ్రమ పంటలతో సంక్రమించే తెగుళ్లు, నివారణ పద్ధతులు నీటిపారుదల పద్ధతుల గురించి రైతులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాస్, ఉపాధ్యాయుడు సదానందం, రవి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన మెగా అభిమాని

**సూర్య వేములవాడ**



వేములవాడ ప్రైవేట్ ఆసుపత్రిలో రక్తహీనతతో బాధపవుతున్న కొడిమ్యాల మండలం తిప్పయిపల్లి గ్రామానికి చెందినా జమునకు సినీనటుడు చిరంజీవి అభిమాని సీమాచలం హరికృష్ణ శనివారం రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చిరంజీవి యువత, ఎస్ఆర్ఆర్ దేవస్థానం మాజీ డైరెక్టర్ అరుంతేజ చారి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు పూర్తి స్థాయిలో నీటిని అందేలా చూడాలి

**- బీసీ సంక్షేమ జాతీయ అధ్యక్షులు శీలం స్వామి**

**సూర్య ముస్తాబాద్**



మనేర్ కాలువ ద్వారా వస్తున్న నీటిని మండలములో ప్రతి రైతుకూ సాగు నీటినీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని శీలం స్వామి తమ పార్టీ నాయకులతో కలిసి మనేరు వాగును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటిని మండలములో ప్రతి రైతుకూ అందేలా చూడాలని, ముస్తాబాద్ మండల కేంద్రములో 18 గేటు వరకు నీటి పారుకం అందిస్తా అనడం సరికాదని, బిఆర్ఎస్ హయాములో పూర్తి స్థాయిలో నీటిని అందించామని, కాంగ్రెస్ హయాములో 18 నంబర్ గేటు వరకు నీటిని అందించడం సరికాదని అన్నారు. అధికారులు పూర్తి స్థాయిలో సాగు నీటిని మండలములో ప్రతి రైతుకూ అందేలా చూడాలి అని అన్నారు.

# కోడిగుడ్లు వండి పెట్టలేమని ఎంఈఓకి వినతి పత్రం

## - మధ్యాహ్న భోజన కార్మికులు

**సూర్య-కోరుట్ల**



ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం పూట వంట చేసి విద్యార్థులకు కోడిగుడ్లు పెట్టలేమని ఎంఈఓకి వినతి పత్రం అందజేశారు. శనివారం కోరుట్ల మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేసి నిరసన తెలిపిన అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్నం పూట వంట చేసి విద్యార్థులకు వడ్డించే భోజన పథకం కార్మికులకు కోడిగుడ్లు వారంలో మూడుసార్లు మెనూ ప్రకారం పెట్టాలని ప్రభుత్వ నిర్ణయం సరి అయింది కానీ ప్రతి ఒక్క కోడిగుడ్డుకు ఐదు రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుంది. అవి కూడా మూడు నుంచి ఆరు నెలలు పెండింగ్లో ఉంటున్నవి, ప్రస్తుతం నిత్యవసరవస్తుల ధరలు విపరీతంగా పెరిగిపోయినందున అనగా నూనెలు కోడిగుడ్లు గ్యాస్ ఇతర వస్తువులు ఈ ఏడాది అధికంగా పెరిగిపోయింది. కొనలేని పరిస్థితిలో కార్మికులు ఉన్నామని ఎన్నోసార్లు జిల్లా కలెక్టర్, డీఈఓకు వినతి పత్రాల ద్వారా విన్నవించడం జరిగింది కానీ పరిష్కారం కానందున కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారు. గత కొన్ని నెలల నుండి మార్కెట్లో ఒక్క కోడి గుడ్డు ధర ఏడు రూపాయలు పలుకుతుంది ప్రభుత్వం మాత్రం ఐదే రూపాలు ఇస్తుంది. ఈ విధంగా రెండు రూపాయలు వంట కార్మికులు నష్టపోతున్నారు. కాబట్టి కోడిగుడ్డులు పెట్టలేమని మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ మండల కమిటీ తీర్మానం ప్రకారం విద్యార్థులకు కోడి గుడ్డు పెట్టలేమని తీర్మానించనైనది. ప్రభుత్వమే ఈ కోడిగుడ్లను సరఫరా చేసి ఇస్తే తప్పనిసరిగా వండించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సన్నిగారం పద్మ, కొంక భాగ్య, రాజగంగు, పుష్పలత, హారిక, చంద్రకళ, అమృత, అనీషా బేగం, లత తదితరులు పాల్గొని ఎంఈఓ అందుబాటులో లేనందున కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ వారిలో ఫోన్ వాట్సాప్ ద్వారా వినతిపత్రం పంపించడం జరిగింది.

# 2 లక్షలు పైబడిన రుణాలను వెంటనే మాఫీ చేయాలి

## - బీజేపీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు

**సూర్య, రాయికల్**



రెండు లక్షలు పైబడిన ఋణాలను,రెండు లక్షల వరకు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా,పట్టా బుక్ ఆధారంగా మాఫీ చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు అన్నారు. పత్రిక ప్రకటనలో ఆయన వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన విధంగా రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి, గద్దెనెక్కిన తర్వాత రుణమాఫీకి కొర్రీలు పెడుతూ లబ్ధిదారులను తగ్గించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని, రాయికల్ మండల వ్యాప్తంగా ఇంకా 40 శాతం వరకు మాఫీ కాని రైతులు ఉన్నారని, అసలు వాళ్లకు మాఫీ అవుతుందో కాదో అని,రోజు వ్యవసాయ శాఖ మరియు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని ఆయన అన్నారు.ఏ అధికారిని అడిగినా కూడా తెలియదు అనే సమాధానం వస్తుంది అని, అసలు పరిపాలన అంటే తెలియని ప్రభుత్వాన్ని ప్రజలు మొదటి సారిగా చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ విధానాలతో ఇంకో 50 సంవత్సరాల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే తెలంగాణ ప్రజలు ఉలిక్కిపడేలా అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే ఇంతటి అప్రతిష్టను మూటగట్టుకున్న ప్రభుత్వం గా కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని ఆయన విమర్శించారు. రాయికల్ మండల వ్యాప్తంగా రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరిస్తున్నామని,వారందరితో కలిసి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్నామని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు పత్రిక ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఇబ్రహీంపట్నం విద్యార్థుల ఎంపిక

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల పట్టణంలోని శ్రీ వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల్లో ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన టేకు మహేందర్ కిడ్స్ జావెలిన్ త్రోయిన్ విభాగంలో, డి.అముల్య కబడ్డీ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి డాక్టర్ రవికుమార్ గారు తెలిపారు. ఈ విద్యార్థులను, పిడి రాజుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య పెగడపల్లి**



జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం వేడుకలను నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెగడపెల్లి గ్రామశాఖ అధ్యక్షుడు చాట్ల ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవం పేద ప్రజల పాలిట వరంగా మారిందని, పేద ప్రజల ఆశాజ్యోతిగా వెల్లి విరిసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధయక్షుడు ఒరుగల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి చాట్ల విజయ భాస్కర్, ఉపాధ్యక్షుడు సంది మల్లారెడ్డి, బండారి శ్రీనివాస్, అనిల్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు కదారి తిరుపతి, చెట్ల కిషన్ రమేష్, గౌడ్, ప్రవీణ్, దుర్గ ప్రసాద్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ విరాళం

**సూర్య పెగడపల్లి**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి బోయిన పల్లి శాంతపురావు పాఠశాలకు అవసరమైన కంప్యూటర్ విషయం చెప్పగానే స్పందించి నలబై వేల విలువగల కప్యూటర్, ప్రింటర్ను విరాళంగా శనివారం ఉపాధ్యాయు లకు అందజేశారు. నేను చదువుకున్న పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ ఇవ్వడం నా అదృష్టం, కర్తవ్యమని శాంతపు రావు అన్నారు. ఈ సందర్భం గా ఉపాధ్యాయులు దాత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొను గోటి శాంతపు రావు, పొట్లపల్లి నర్సింగరావు,ప్రధానోపాధ్యాయులు లలిత,ఉపాధ్యాయులు లచ్చయ్య,మాధవి, శంకరయ్య,శ్రవణ్ కుమార్,జ్యోతి,లక్ష్మణ్,శ్రీనివాస్,విజయకుమార్, వేణుగోపాల్, పరమేశ్వర్, సంజీవరెడ్డి, శ్రీధర్, మంజూభార్గవి, రమేష్, హైమ్మద్ పాల్గొన్నారు.

# డా. మనీషాకు ఘన సన్మానం

**సూర్య మెట్పల్లి**



ఇటివల కిషన్ సేవ రత్న జాతీయ అవార్డు అందుకున్నా మెట్పల్లి మండల బస్సు వైద్యాధికారిణి మనీషా పటేల్ శనివారం జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.ఎల్. మనోహర్,అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.నరేష్, జిల్లాలో పని చేస్తున్న వెటర్నరీ డాక్టర్ లు ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ మనీషా మాట్లాడుతూ ఎల్లవేళలా సహకారం అందిస్తూ, ప్రోత్సాహం అందించిన జిల్లా అధికారులకు,అధికార్లకు, సిబ్బందికి కృత్ఞతలు తెలిపారు.

## ఫీజు రియంబర్స్మెంట్ సాధనకై

# జనవరి 8న చలో హైదరాబాద్

**సూర్య జగిత్యాల**



ఫీజు రియంబర్స్మెంట్ సాధనకై జనవరి 8న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్ అన్నారు. జగిత్యాల పట్టణంలో శనివారం బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మండభేరి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని బిసి విద్యార్థి సంఘం చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ర్యాంకులతో సంబంధం లేకుండా పూర్తి ఫీజులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ మాట్లాడుతూ గురుకుల, సంక్షేమ వసతి గృహాలకు స్వంత భవనాలు నిర్మించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు గంగం జలజ, యువజన జిల్లా అధ్యక్షుడు ముకేశ్ ఖన్నా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఒంటిపులి రాము, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వరద సాయి, జిల్లా ఉపాధ్యక్షుడు రామగిరి రమేష్, రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారి చేయూత

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇటీవల ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని నివసిస్తున్న కాతం జమున అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారిది నిరుపేద కుటుంబమని అని విషయం తెలుసుకున్న ట్రస్ట్ వారు ఆ కుటుంబాలను పరామర్శించి వారికి కావలసిన నిత్యావసర వస్తు వులు, 25 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది.

# మహిళా శక్తి కార్యక్రమాలు వేగవంతం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్, అర్బన్ మండల సమాఖ్యల సమావేశం మండల ఐకేపీ కార్యాలయం నిర్వహించడం జరిగింది. నిర్దేశించిన టార్గెట్ ప్రకారం బ్యాంక్ లింకేజీ పూర్తి చేయడం, స్త్రీనిధి ద్వారా పాడి గేదెల కొనుగోళ్ళు, ఎంటర్ పేన్యూర్ యూనిట్ల ఏర్పాటు, మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా ఆదయాభివృద్ధి కార్యక్రమాలు, ఈవెంట్ మేనేజ్మెంట్, క్యాంటీన్ నిర్వహణ, నాటు కోళ్ల పెంపకం, డైరీ ఫామ్ యూనిట్ల ఏర్పాటు, ఫుడ్ ప్రాసెస్ యూనిట్ల ఏర్పాటు, కొత్త స్వశక్తి సంఘాల ఏర్పాటు, గ్రామ సంఘాల అంతర్గత ఆడిట్ తదితర అంశాల పై చర్చించడం జరిగింది.ఇట్టి సమావేశంలో మండల ఎపియం వోదెల గంగాధర్, సి.సి.లు రవీందర్, సాగర్, గంగారాం, శ్రీనివాస్, అన్నపూర్ణ మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు సత్తవ్వ, అక్షర మండల సమాఖ్య అధ్యక్షురాలు దేశావేని గంగా భవాని, సమాఖ్య ప్రతినిధులు శ్రీలత, జామున, సునీత, ఆయా గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు, సిబ్బంది పద్మ, సురేందర్, అశోక్ పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్కు ఘన నివాళులు

**సూర్య ఇబ్రహీంపట్నం**



డబ్బా గ్రామంలో మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురైన డబ్బా కాంగ్రెస్ నాయకులు వారి మరణం దేశానికి తీరనిలోటు ముఖ్యంగా భారత కాంగ్రెస్ పార్టీకి పూడ్చలేనిలోటు జరిగింది అని అన్నారు. ఆయన ప్రధానమంత్రి గా సేవలు ఎన్నో సంస్కరణలు మరువలేనివి ఇలాంటి నాయకులు దేశానికే కాదు యావత్ ప్రపంచంలో అరుదైన వ్యక్తి అని అన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
ఆదివారం 29 డిసెంబర్ 2024



# కృష్ణవేణి విద్యాసంస్థలో ఇంట్రామ్యూరల్ స్పోర్ట్స్

## - క్రీడలు విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించి మానసిక స్థితిని మెరుగుపరుస్తాయి
## - డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి

**సూర్య-గోదావరిఖని**

పట్టణంలోని కృష్ణవేణి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులకు క్రీడా స్ఫూర్తిని పెంపొందించే భాగంలో శనివారం ఇంట్రామ్యూరల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ విద్యాసంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి గారు పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా, మానసికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడంలో సహాయపడే ఆనందకరమైన, సురక్షితమైన వ్యవస్థీకృత ఆట అనుభవాలను అందించడం ఈ క్రీడల లక్ష్యం అని



వివరించారు. ప్రతి విద్యార్థికి సామర్థ్యంతో సంబంధం లేకుండా స్పోర్ట్స్ యాక్టివిటీలో పాల్గొనే అవకాశాన్ని కల్పించడమే లక్ష్యంగా, ఆహ్లాదకరమైన, వినోదభరితమైన నేపథ్యంలో నైపుణ్యాలు, ఆసక్తిని పెంపొందించడంలో ఈ క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. శారీరక దృఢత్వం ఇంట్రామ్యూరల్ స్పోర్ట్స్ ద్వారా ప్రోత్సహించబడుతుందని, ఇది హృదయనాళ ఆరోగ్యం, కండరాల బలం, సత్తువ, బరువు నియంత్రణను కూడా మెరుగుపరుస్తుందని తెలిపారు. ఇంట్రామ్యూరల్ స్పోర్ట్స్ ఆడటం ద్వారా విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గిస్తుందని, ఎండార్ఫిన్‌లను విడుదలై మానసిక స్థితిని మెరుగుపరుస్తుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బాస్కెట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్, రన్నింగ్, షార్ట్ పుట్, కోకో తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. ఇందులో విజయం సాధించిన విద్యార్థులకు ముగింపు కార్యక్రమంలో బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం

## - దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్
## - మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మేధ శక్తితో ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు, ఆయన సేవలు చిరస్మరణీయమని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్‌తో పాటు పలువురు మాట్లాడుతూ భారతదేశం ఆర్థిక సంక్షోభం ఉన్న పరిస్థితుల్లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వృద్ధిరేటును పరుగులు పెట్టించిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్



అన్నారు. ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచెలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారన్నారు. దేశ ఆర్థిక చరిత్రని మలుపు తిప్పే ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. నిరాడంబరుడిగా సౌమ్యుడిగా దేశ రాజకీయాల్లో, ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో దేశంలోని బంగారు సంపదను ఇతర దేశాలకు తాకట్టు పెట్టారని, ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ బాధ్యతలు చేపట్టాక పీవీ నరసింహారావు సారథ్యంలో తిరిగి వాటిని దేశానికి తీసుకువచ్చి భారతదేశాన్ని ఆర్థికంగా పటిష్టపరిచారని పేర్కొన్నారు. ఆయన మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొపగాని సారయ్య గౌడ్, నాయకులు ఎండి మునీర్, సబ్బని రాజమల్లు, గాజనవేన సదయ్య, బంగారు రమేష్, మాదాసి సతీష్, పొట్యాల మొండయ్య, కాల్వ వేమారెడ్డి, శివరామకృష్ణ జిన్నా రామచంద్రం రెడ్డి, ఏనగంటి రవి, ద్యాగేటి రామచంద్రం, ఆషాడపు సురేష్, గోలి సుధాకర్, రాన వేన క్రాంతి, తాండ్ర సురేష్, రానవేన రవీందర్, ఎండి రహీం పాల్గొన్నారు.

### ఉత్తమ కళాకారుడిగా మహమ్మద్ రజాక్‌కు పురస్కార ప్రధానోత్సవం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ (UTPM) ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఉత్తమ కళాకారులకు, ఉద్యమకారులకు పురస్కార ప్రధానోత్సవాన్ని ఈనెల 27న సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలానికి చెందిన కవి, గాయకులు, మహమ్మద్ రజాక్‌ను కళారంగానికి తాను చేస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ కళాకారుల పురస్కారాన్ని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి, కరీంనగర్ నగర మాజీ మేయర్ రవీందర్ సింగ్ చేతుల మీదుగా ప్రధానం చేసి రజాక్ గారిని అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక కళాకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వ్యవస్థాపక అధ్యక్షులు మేకల చంద్రశేఖర్ యాదవ్, సిపిఐ నాయకులు, కవి, గాయకులు గడిపె మల్లేష్, ఉద్యమకారులు, కవులు, కళాకారులు, రచయితలు పాల్గొన్నారు.



### మాజీ ప్రధానికి ఘన నివాళులు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



8వ కాలనీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నివాళులు అర్పించిన 8వ కాలనీ కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక సంక్షోభం ఉన్న పరిస్థితుల్లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వృద్ధి రేటును పరుగులు పెట్టించిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్థిక శాస్త్ర వేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసే భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చాగంటి శంకర్, మార్క రాజు, మల్లారెడ్డి తిరుపతిరెడ్డి, అనుము రాములు, అన్వర్, మెరుగు రాజేష్, సారయ్య నాయక్, కొమ్ము ఓదెలు, నారాయణ, ప్రశాంత్ గౌడ్, మోతుకు అవినాష్, బొల్లం రాజు, మహేష్ ఇరుకు, మధునయ్య, తిరుపతి గౌడ్, మైకల్, ఇరువంటి రవి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

### సమగ్ర శిక్ష ఉద్యోగులు ఒంటి కాలుపై నిలబడి నిరసన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని గత 19 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నిరసనలో ఒంటి కాలుపై నిల్చుని వారి యొక్క నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర నాయకులు కుంబాల సుధాకర్, రాజ్ కుమార్, జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి రామగిరి రవిరాజ్, రాష్ట్ర, జిల్లా నాయకులు ఉద్యోగులు, సీఆర్పి మిస్, సిసిఓ మెసెంజర్, ఐఈఆర్పి పిటిఐలు, కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్లు, కమల, స్వప్న, జ్యోతి, పిట్ట భాస్కర్, పూల నాగరాజు, పిల్లి రమేష్, జిల్లా డీఈఓ ఉద్యోగులు శ్రీకాంత్, రవీందర్, సీఆర్పి పిజి, సీఆర్పి పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు, ఏఎన్ఎం, పిఈటి, అకౌంటెంట్, నాన్ టీచింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

### మంథని కోర్టులకు ఏ జీ పీగా బొట్ల ఆంజనేయులు నియమాకం

**సూర్య మంథని**



మంథని సీనియర్, జూనియర్ కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా బొట్ల ఆంజనేయులు నియమితులయ్యారు. న్యాయవాది బొట్ల ఆంజనేయులును తెలంగాణ లా సెక్రెటరీ, గవర్నమెంట్ లీగల్ లెజిస్లేటివ్ అఫైర్స్ జస్టిస్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ వారి నియామకం మేరకు జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా న్యాయవాది ఆంజనేయులు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, తోటి న్యాయవాదులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### చెక్ పవర్ కల్పించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు

**- టీబీఎస్ఎస్ఎస్ రాష్ట్ర కోశాధికారి సముద్రాల విజయసారథి**

**సూర్య సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్‌ని బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ వైస్ చైర్మన్‌గా నియమించడంతో పాటు వారికి చెక్ పవర్ కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి, సెంటినరీ కాలనీ భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ సముద్రాల విజయసారథి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు ధన్యవాదాలు తెలిపారు.

### ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

**సూర్య ఓదెల**



పోలీసులు మీకోసం అనే కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు స్థానిక ఎస్సై దికొండ రమేష్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు 18 సంవత్సరాలు పైబడిన వాళ్లే ఆటో నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఆటోలు నడుపాలని అన్నారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని మద్యం తాగి ఆటో నడవ రాదని, ఆటో పేపర్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదన్నారు. రోడ్లమీద ఆటోలను నిలపరాదని, దీంతో పాటు ఆటోలో అనుమానాస్పద వ్యక్తులు ప్రయాణం చేసిన ఎడల పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆటోల కు మ్యూజిక్ సిస్టం ఏర్పాటు చేయరాదని, మహిళలు, వృద్ధుల పట్ల గౌరవం చూపాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ప్రతి ఒక్క ఆటోకు టాప్ నెంబర్ తప్పకుండా వేసుకోవాలని నిబంధనలు ఉల్లంఘించి ఆటోలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం వికలాంగులకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న ఆటో డ్రైవర్ ఆనంద్‌ను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# రతన్ టాటా విలువలు, దార్శనికత స్ఫూర్తిదాయకం

## - టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచి మేనేజర్ సూర రామకృష్ణారెడ్డి
## - టాటా ఏఐఏ ఆధ్వర్యంలో ఘనంగా రతన్ టాటా జయంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారత పారిశ్రామిక రంగానికి ఆదర్శప్రాయ నేతత్వం అందించిన రతన్ టాటా జయంతి సందర్భంగా ఆయనకు మనం అర్పించగలిగే ఉత్తమ నివాళి టాటా సంస్థలకు మద్దతు అందించడమేనని, ఆయన విలువలు, దార్శనికత, మానవతా విలువలు అందరికీ స్ఫూర్తిదాయకమని టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచి మేనేజర్ సూర రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం రతన్ టాటా జయంతిని పురస్కరించుకుని టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు, గోదాకాంతా లక్ష్మి, అమ్మ ఫౌండేషన్, వీర బ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం దేశరాజ్‌పల్లిలోని వందన అనాథాశ్రమంలో 60మంది పిల్లలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచి మేనేజర్ సూర రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రతన్ టాటా ఆశయాలను కొనసాగిస్తూ వ్యాపారంలో నిజాయితీ, సేవా దృక్పథంలో ముందుకు సాగుతామన్నారు. టాటా సంస్థలు ఎప్పటికీ దాతృత్వం కలిగిన సేవలు దేశానికి అందిస్తాయని అందులో భాగంగానే రతన్ టాటా జయంతిని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించినట్టు




తెలిపారు. మున్ముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తామని తెలిపారు. ప్రతి ఒక్క కుటుంబానికి ఆర్థిక భద్రత ఉండాలనే రతన్ టాటా గారి ఆలోచన నుంచి ఉద్భవించిన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా మారుమూల గ్రామాలకు సైతం సేవలను విస్తరిస్తామని, ప్రతి ఒక్కరికి బీమాతో ధీమా కల్పిస్తామన్నారు.

**- ప్రతి పౌరుడికీ ఆర్థిక భద్రతే లక్ష్యం**

ఈ సందర్భంగా ఏజెన్సీ పాట్నర్ మల్లారపు పుష్ప మాట్లాడుతూ రతన్ టాటా కేవలం ఒక వ్యాపారవేత్తే కాదని ప్రతి భారతీయుడి జీవితానికి ఆర్థిక భద్రతను అందించాలన్న మహోన్నత ఆశయానికి రూపకర్త అన్నారు. టాటా ఏఐఏ లైఫ్ ఎన్సూరెన్స్ ద్వారా ఆయన కలను కొనసాగిస్తూ దేశంలోని కోట్లాది కుటుంబాల భవిష్యత్తును భద్రపరచడంలో మేము గర్వంగా ముందంజలో ఉన్నామని తెలిపారు. ప్రతి పౌరుడు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని సూచించారు. తక్కువ ప్రీమియంతో అధిక రక్షణ(రూ.50లక్షల నుంచి రూ.100కోట్ల వరకు) కల్పించే టర్మ్ పాలసీను తీసుకోవాలని, దీర్ఘకాలిక పెట్టుబడులతో మంచి రాబడులు ఇచ్చే ముచ్యువల్ ఫండ్ ఎంపిక తెలివైన నిర్ణయం అన్నారు. టర్మ్‌ం వెల్త్ బెన్‌ఫిట్స్‌తో ఒక కుటుంబం యొక్క ఆర్థిక అవసరాలైన భారీ జీవిత భద్రత మరియు ముచ్యువల్ ఫండ్ కలిపి తీసుకోవడం భారీ ఆదాయం సమకూరే గొప్ప పాలసీ టాటా ఏఐఏ వారి పరమ్ రక్షక్ లైఫ్ ప్రో పాలసీ ప్రస్తుతం అత్యంత ప్రజాదరణ పొందిందన్నారు. మంచి టర్మ్ ప్లాన్ కోసం 9491679493 నెంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాట్నర్ కెజి నరేందర్‌రావు, ట్రైనర్ వెంకటేష్ వర్మ, అసిస్టెంట్ మేనేజర్లు వీరస్వామి, ఆదర్శకుమార్,చంద్రశేఖర్, ఏజెన్సీ పాట్నర్స్ శ్రీకాంత్, గుడెల్లి రాజు, మల్లారపు పుష్ప, సిబ్బంది పాల్గొంది.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ చైర్మన్ వి.నరేందర్ రెడ్డికే మా మద్దతు

**సూర్య కొత్తపల్లి**

పలు ప్రజా సంఘాల ఉమ్మడిగా విలేకరుల సమావేశం నిర్వహించి దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం వంశీ మాట్లాడుతూ డాక్టర్ నరేంద ర్ రెడ్డి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్‌కి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ రెండు లక్షల మెజార్టీతో ఎమ్మెల్సీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నత విద్యావంతుడు తెలంగాణలో గొప్ప విద్యావేత్తగా సంపూర్ణమైన పట్ట భద్ర సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిగా ఎలాంటి అవినీతి మచ్చలేని వ్యక్తిగా తెలంగాణ రాష్ట్రంలోని గుర్తిం పు పొందిన విద్యా వ్యక్తిగా ఒక యువ నాయకు డు ఇలాంటి వ్యక్తిని శాసనమండలికి పంపించడం ద్వారా పట్ట బద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా డని అదేవిధంగా వారి కుటుంబ నేపథ్యంలో తండ్రి గారైన మల్లారెడ్డి ఒక ఉపాధ్యాయుడు వారి



తోబుట్టునో ళ్ళంతా ఉపాధ్యాయ వృత్తిలోనే కొనసాగుతూ విద్యార్థులకు సేవలందించిన నేపథ్యంలో కనుక దళిత సంక్షేమ సంఘం, దళిత విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ చర్చిం చి మద్దతు ఇవ్వాలని తీర్మానం చేసాము అని తెలిపా రు. రేపటి నుండి ఉమ్మడి నాలుగు జిల్లాల్లో 42 నియోజకవర్గంలో దళిత సంక్షేమ సంఘం దళిత విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సభలు సమావేశం నిర్వ హించి డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తా మని తెలియజేస్తూ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మీద ఎన్ని విమర్శలు చేసినా గెలుపు ఆపడం ఎవరి తరం కాదని తెలియజేస్తూ తప్పకుండా పట్టభద్రుల, ప్రభుత్వ ప్రైవేటు, ఉద్యోగస్తులు, నిరుద్యోగ యువత మహిళలు నడుము కట్టి గెలుపుకు అన్ని వర్గాల ప్రజ లు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షే మ సంఘం జిల్లా అధ్యక్షులు కవంపల్లి అంజ య్య, దళిత సంఘాల రాష్ట్ర నాయకులు గచ్చి గంటి కుమార్,దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర సీనియర్ నాయ కులు ప్రవీణ్ కుమార్, న్యాయవాది దళిత విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు కుమార్ దళిత విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ ఎస్.రవీందర్ ప్రముఖ న్యాయవాది దళిత సంక్షేమ సంఘం సలహాదారు మౌలాలి,ఈఎం సలీం,సునీల్ బి హరీష్‌తో పాటు సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ నేతల నివాళి

**సూర్య జమ్మికుంట**



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు జమ్మికుంటలో కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అదేశాల మేరకు జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న అధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో మన్మోహన్ సింగ్ మృతిపట్ల సంతాప దినాలలో బాగంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ అకాల మరణం చెందడం బాధాకరం అని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణల రూప కర్త అని అన్నారు. మన దేశం ఆర్థికంగా సంక్షోభంలో ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు తీసుకుని వచ్చిన మహా నాయకుడని అన్నారు. మన దేశానికి 2004 నుండి 2014 వరకు పది సంవత్సారాలు ప్రధాన మంత్రిగా మచ్చలేని నాయకుడుగా ప్రజాసేవ చేసిన ఘనత అతనికే దక్కుతుందని అన్నారు. అయన ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో సమాచార హక్కు చట్టం, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టినటువంటి గొప్ప కిరణ్ కార్చిని గుడి అని కొనియాడారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ లో ఆయన పాత్ర ఎంతో ఉంది అని అన్నారు. ఆయన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా,ఆర్ బి ఐ గవర్నర్ గా అధ్యాపకుడు గా, ఆర్థిక సలహాదారునిగా ఆయన సేవలు దేశానికి మార్గదర్శకాలని అన్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కసుబోజుల వెంకన్న,ఎండీ సలీం, ఎగ్గని శ్రీనివాస్,ఎండీ సలీం పాషా,వాసాల రామస్వామి, బండి మల్లేష్,చిన్నింటి నాగేంద్ర,ఎండీ .ఇమ్రాన్, పోతుల శ్రీనివాస్, గొట్టే ప్రభుదాస్, చిలువేరు రాజమౌళి, గుర్రపు ప్రవీణ్, చంద్రగిరి శ్రీనివాస్, పైడిపల్లి అయోధ్య, అయిలాపురం రవి, గుర్రపు సంపత్ రెడ్డి,మొలుగూరి సమ్మయ్య, గడ్డం రమేష్,ద్యారంగుల నర్సయ్య,మిడిదొడ్డి శంకర్ ఎండీ. ఈసూఫ్,కటుకోజ్వల శ్రీనివాస్,ఎండీ .రియాజ్,పుల్లూరి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై అధికారులకి కార్మిక సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది

## - ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు బాలరాజ్

**సూర్య కామారెడ్డి**




సివిల్ సప్లై కార్మికుల ఇబ్బందులు పడుతున్నారని ఏఐ టి యు సి నాయకులు శనివారం రోజున కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సివిల్ సప్లై హమాలీ. AITUC అనుబంధ సంఘం ఆధ్వర్యంలో సివిల్ సప్లై అమాలి జిల్లా అధికారి బిక్షపతికీ నిరవదిక సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.బాలరాజు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన సివిల్ సప్లై హమాలీలు సివిల్ సప్లై కమిషనర్ ఆఫీస్ ముందు హైదరాబాదులో ధర్నా నిర్వహించడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా సివిల్ సప్లై హామీలకు జీవో ఇవ్వాలని రెండు సంవత్సరాలకు ఓసారి ఎగుమతి దిగుమతి రేట్లు పెంచాలని ఈఎస్ఐ పిఎఫ్ ఇవ్వాలని మహిళా కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని పెరిగిన ధరలు అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లు గత ప్రభుత్వము ఈ ప్రభుత్వం సంవత్సరం అవుతున్న పెంచలేదని కావున రాష్ట్రవ్యాప్తంగా ఒకటవ తారీఖు నుండి జనవరి నుండి నిరవధిక సమ్మెకు వెళుతున్నట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బాలరాజ్ అన్నారు. అట్లాగే నిరుపేదలకు అందించే రేషన్ బియ్యాన్ని ప్రభుత్వము నిరుపేదలపై ఎలాంటి ప్రేమ లేదని నిరుపేదలపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే వెంటనే హమాలీల ఎగుమతి దిగుమతి రేట్లు పెంచి వెంటనే జీవో ఇవ్వాలని ఆయన అన్నారు. లేకుంటే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని అన్నారు. జిల్లాలో అనేక సంవత్సరాలు అవుతున్న హమాలీల సొంతగోదాం లేక కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని అందుకని ఒకటో తారీకు జనవరి నుండి నిరవధిక సమ్మెకు వెళ్లడం జరుగుతుందని జిల్లా అధికారులకు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్ ఉపాధ్యక్షులు ఎల్ దశరథ్ బాజీ మైపాల్ చిన్నయ్య తదితరులుపాల్గొన్నారు.

# ల్యాబ్ ను ప్రారంభించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కురుమ సాయి బాబా

**సూర్య ఎల్లారెడ్డి:02**



ఎల్లారెడ్డి మండలం వెంకటపూర్ గ్రామానికి చెందిన నిజ్జన మహేందర్ శనివారం బాన్సువాడ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన పాతలోజికల్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు, ఈరోజుల్లో ప్రతి ఒక్కరు ఆరోగ్యం గురించి ముందు జాగ్రత్తలు ల్యాబ్ టెక్నీషియన్లతో అన్ని రకాల ఆరోగ్య సేవలను పరీక్షించుకుని డాక్టర్ సంప్రదించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు ల్యాబ్ టెక్నీషియన్ల పరిస్థితులు అఘమ్య గోచరంగా ఉన్న సందర్భంలో కూడా అందరికి సేవ చేయాలనే దృక్పథంతో పాథలజికల్ ల్యాబ్ ఏర్పాటు చేయడం చాలా ఆనందకరమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు నాగం శ్రీనివాస్, ఎల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# గర్భిణీ మహిళకు సకాలంలో రక్తం అందజేత

## - పాజిటివ్ రక్తాన్ని అందజేసిన ఎర్రం ఈశ్వర్
## - రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీ మహిళ మానస (26) కు కావలసిన బి పాజిటివ్ రక్తం రక్తనిధి కేంద్రంలో లభించకపోవడంతో వారికి కావలసిన రక్తాన్ని కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త ఎర్రం ఈశ్వర్ మానవతా దృక్పథంతో స్పందించి 13 వ సారి కామారెడ్డి రక్తనిధి కేంద్రంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్లాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదని ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయకపోతే వారి ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉంటాయన్నారు,సకాలంలో రక్తం అందకపోవడంలో దేశవ్యాప్తంగా చాలామంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలిచిన ఈశ్వర్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న ల తరపున అభినందనలు తెలియజేశారు.

# ఒంటి కాలుపై నిలబడి సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన

## - 19వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఒంటి కాలుపై నిలబడి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె 19 రోజుకు చేరడంతో ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజారామ్ యాదవ్,జేఎన్టీయూహెచ్ జేఏసీ కన్వీనర్ డాక్టర్ స్వామి వివేక్ పటేల్,బీసీ జర్నలిస్ట్ జేఏసీ జనరల్ సెక్రెటరీ మేకల కృష్ణ యాదవ్, పోచమల్లు యాదవ్, కరీంనగర్ జిల్లా అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రఘువీర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వంశీ, కరీంనగర్ జిల్లా టిడిపి నాయకులు ఆగయ్య సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ 13న పిసిసి అధ్యక్షుని హోదాలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు హనుమకొండలో ఏకశిల పార్క్ వద్ద చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వంద రోజుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన రెగ్యులరైజేషన్, ఉద్యోగులకు 10 లక్షల హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో ఆనందాలు,వెలుగులు నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నారని, వారికి కనీస వేతనాలు ప్రకటించి అందిస్తే వారు ఆనందంగా వారి వృత్తి నిర్వహణలో ప్రభుత్వానికి, ఇటు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉంటూ కార్యనిర్వహణలో అంకితభావంతో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బెజ్జంకి ఆంజనేయులు,జిల్లా అధ్యక్షులు గుండా రాజిరెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి మహేశ్, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, రవిచంద్ర, శ్రీనివాస్, భరత్ కేజీబీవీ ప్రత్యేక అధికారులు, పీజీసీఆర్టీలు, సి ఆర్ టిలు, డిపిఓ స్టాఫ్, ఐఇఆర్పిలు, సిఆర్పిలు, ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్, మెసెంజర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### తెలంగాణ వ్యాప్తంగా రాత్రి 12 గంటల వరకు

# వ్యాపార, వాణిజ్య సముదాయాలు తెరిచి ఉండేట్లు చొరవ తీసుకోండి

**సూర్య కరీంనగర్ టౌన్**



రాత్రి 12గంటల వరకు వ్యాపార వాణిజ్య సముదాయాలు తెరిచి ఉంచే విధంగా తెలంగాణ వ్యాప్తంగా ఒకే రకమైన చట్టాన్ని అమలు చేయాలని ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ తెలంగాణ డిజిపికు విజ్ఞప్తి చేశారు. శనివారం కరీంనగర్ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం కార్పొరేటర్లు, నేతలు, ఈ అంశంపై హైదరాబాద్ వెళ్లి ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయం దారుసలాంలో బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసినీ కలిశారు. ప్రతిరోజు రాత్రి 10:30 కాగానే పోలీసులు నిర్బంధంగా వ్యాపార వాణిజ్య సముదాయాలను మూసివేయిస్తున్నారని, దీంతో తాము వ్యాపారాలు చేసుకునేందుకు ఇబ్బందికరంగా మారుతోందని కరీంనగర్ పట్టణానికి చెందిన మెజారిటీ వ్యాపారస్తులు తమ దృష్టికి తీసుకువచ్చిన అంశాన్ని, కరీంనగర్ ఎంఐఎం నేతలు, అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై తక్షణమే స్పందించిన బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ, తెలంగాణ డిజిపితో ఫోన్లో మాట్లాడారు. హైదరాబాద్ మాదిరిగా వ్యాపార, వాణిజ్య సముదాయాలకు తెలంగాణ వ్యాప్తంగా ఒకే రకమైన రూల్‌ను అమలు చేయాలని కోరారు. హైదరాబాద్ మహానగరానికి ఒక రూల్, ఇతర జిల్లాలకు మరొవిధంగా రూల్ ఉండకూడదని విన్నవించారు. స్పందించిన డిజిపి, తాను అన్ని జిల్లాల పోలీస్ అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చినట్లు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తమకు చెప్పారని వివరించారని, కరీంనగర్ ఎంఐఎం పార్టీ నేతలు కార్పొరేటర్లు పేర్కొన్నారు. అనంతరం కరీంనగర్ నగరానికి చెందిన మహమ్మద్ అర్మాన్ ఖాన్ అనే విద్యార్థి అండర్ 17విభాగంలో జాతీయస్థాయి కరాటే, తైక్వాండో, కుంగ్ ఫు పోటీలలో విజేతగా నిలిచి, బంగారు పతకాన్ని సాధించిన సందర్భంగా, అర్మాన్ ఖాన్ తో పాటు కోచ్ అన్వర్ ఖాన్ ను, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అభినందించారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఆతిన అతిఫ్, కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, షర్ఫుద్దీన్, నాయకులు అలీ బాబా, అజర్ దబీర్, సఖ్లయిన్ అబ్దుల్లా ఖాన్, షాకిర్ నహ్గి, సాజిద్ మాజిద్, అన్వర్ ఖాన్ తదితరులున్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా బాల్ కి ఖేల్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



క్రీడల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు విజయాల పట్ల అవకాశాలు మెరుగుపడతాయని తద్వారా సమాజంలో ఉత్తమమైన స్థానంలో స్థిరపడేదందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి బాల్ ఖేల్ క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగం ఎంత ప్రాముఖ్యమైందో క్రీడారంగం అంతే ప్రాముఖ్యమైనదని, క్రీడారంగంలో నైపుణ్యం పొందినటువంటి విద్యార్థులకు విద్యారంగంలో విజయ అవకాశాలు చాలా సులభతరంగా ఉంటాయని, మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటారని అభిప్రాయపడుతూ ప్రతి విద్యార్థి తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను చాలా సులభంగా సాధన చేయాలంటే క్రీడలలో పాల్గొనాలని చెప్పారు. నేటి మన భారతదేశ క్రీడా భారత్ గా అభివర్ణించడం జరుగుతుందని అదేవిధంగా క్రీడారంగానికి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలను ఇస్తున్నదని గుర్తు చేస్తూ ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయిలో నిర్వహింపబడేటువంటి వివిధ పోటీలలో పాల్గొని తమ ప్రతిభ చాటుతున్నారని, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల స్థాయి, జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనేందుకు శిక్షణతో పాటు తగిన వనరులను కల్పిస్తున్నామని చెప్పారు.ఉత్సవాలలో భాగంగా విద్యార్థులకు స్కిప్పింగ్, ఖో-ఖో, వాలీబాల్, రన్నింగ్, చెస్, క్యారమ్స్ తదితర వినోదాత్మక క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. అత్యుత్తమ ప్రదర్శన విద్యార్థులకు త్వరలో బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని చెప్పారు. విద్యార్థుల క్రీడా స్ఫూర్తి క్రీడా పోటీలకు వన్నెతెచ్చింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రాథమిక వ్యవసాయ శాఖ సంఘ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన చైర్మన్

**సూర్య మల్యాల**



మల్యాల మండలం పోతారం గ్రామంలో శనివారం ప్రాథమిక వ్యవసాయం సహకార సంఘం 2025 నూతన క్యాలెండర్‌ను చైర్మన్ సాగర్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఈఓ కాంతం గంగాధర్, పాలక వర్గంసభ్యులు, రైతులు తదితరు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సమక్షంలో కమలం గూటికి చేరిన మల్కాపూర్ మాజీ గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ సమక్షంలో మల్కాపూర్ తాజామాజీ గ్రామ సర్పంచి గొట్టే పోశయ్య జ్యోతి, గ్రామ ప్రజాప్రతినిధులు శనివారం రోజున కమలం గూటికి చేరారు. మల్కాపూర్ వార్డ్ మెంబర్స్ జాడి అశోక్, కటకం రాజు, సుధగోని రాజేశం గౌడ్, ఆటో యూనియన్ అధ్యక్షుడు, మాజీ వార్డ్ మెంబర్ గంట మోహన్‌లతో పాటు కాంగ్రెస్ బీఆర్ఎస్‌కు చెందిన 40 కార్యకర్తలు కాషాయతీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ కేంద్రమంత్రి బండి సంజయ్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు కదార్ల రతన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**- 28 వ డివిజన్ అశోక్ నగర్ క్యాలెండర్ ఆవిష్కరించిన బండి సంజయ్**

కరీంనగర్ నగర పాలక సంస్థ 28వ డివిజన్ అశోక్ నగర్ బిజెపి నేత గొట్టిముక్కలఉమరాణివెంకటరమణ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సర నూతన క్యాలెండర్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం రోజున పార్లమెంట్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

## అయ్యప్ప ఆలయ లక్కీడ్రా విజేతలకు బహుమతులు ప్రధానం

**సూర్య, చొప్పదండి**



శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన లక్కీ డ్రాలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేసినట్లు ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్ తెలిపారు.ఈ సందర్భంగా మొదటి బహుమతి ఎలక్ట్రిక్ బైక్ బొమ్మ శ్రీనివాస్ అందుకోగా, రెండవ బహుమతి టీవీ కట్టెకొల పద్మ, 3వ బహుమతి హోమ్ థియేటర్, గడ్డం మహేశ్వర్ 15 కన్సోలేషన్ బహుమతులను గెలుపొందిన వారికి అందించారు. లక్కీడ్రాలో పాల్గొన్న వారితో పాటు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన అయ్యప్ప భక్తులు, స్వాములకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గొల్లపెల్లి శ్రావణ్ కుమార్,ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ,కోశాధికారి దండె సత్యానందం,ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్,బొడిగె వెంకన్న, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, పోరండ్ల భాస్కర్, మామిడాల నిరంజన్, చల్ల శివారెడ్డి, భైరగోని కిట్టుగౌడ్ మరియు స్వాములు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి మండలం ఎలగందల గ్రామంలో భారత దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించి సంతాపం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుండా మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు అరె మల్లేశం గౌడ్, ఎలగందుల గ్రామం మాజి సర్పంచ్ నిమ్మల అంజయ్య,మహిళా అధ్యక్షురాలు గొట్ట రేణుక, జెట్టి సత్యనారాయణ, గిర్రా రవి, జంగిలి రమేష్,బోనాల సంతోష్, బోనాల కరుణాకర్, జనగాం రాజు, ఈరవేణి శ్రీనివాస్, గసికంటి రాజు, గుండా చిన్న మల్లేశం, గంగాధర ఆంజనేయులు, రాచకొండ రాజీరు,పెంకాసి రాజు, అక్కర వేణి, అనిల్, కునే చిన్న రాజు, నాగిని, జగిరి రవి, నారాయణ, గడ్డి శేఖర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ పట్టణంలో శనివారం ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పతాకం ఎగురవేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పొడిశెట్టి అభిలాష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్‌లో వెంటనే విడుదల చేయాలని అన్నారు. హుజురాబాద్‌లో అద్దె భవనాల్లో ఉన్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్, అరవింద్, లోకేష్, శ్రీకాంత్, రాజ్ కుమార్, వెంకటేష్, నవీన్ పాల్గొన్నారు.

# శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలి

**- ముందస్తు ప్రణాళికా, చర్యలతోనే నేరాల అదుపు**
**- నూతన సంవత్సర వేడుకల వేళ పటిష్ట బందోబస్త్, డ్రంక్ అండ్ డ్రైవ్**
**- జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

శాంతిభద్రతల విషయంలో ముందస్తు ప్రణాళిక చర్యలను చేపట్టడం, కఠినంగా వ్యవహరిస్తేనే నేరాలు అదుపులో ఉంటాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అన్ని పోలీస్ స్టేషన్ల పనితీరుపై, నమోదైన కేసులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ ఎస్పి పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ స్టేషన్ వారిగా అధికారులతో సమీక్షా జరిపారు.ఈ సందర్భంగ ఎస్పి మాట్లాడుతూ గడిచిన 12 నెలల్లో పోలీస్ స్టేషన్ల యొక్క పనితీరును, కేసుల ఛేదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న సంవత్సరంలో మరింత దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను




త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పిలు, సి. ఐలు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్‌లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేసి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో పటిష్ట బందోబస్త్, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా చూడాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ నిరంతరం కృషి చేసిన అధికారులు సిబ్బందికి అభినందనలు తెలిపారు. సమర్థవంతంగా విధులు నిర్వహించి జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేసిన జిల్లా పోలీసు అధికారులు సిబ్బందికి కృషి అభినందనీయమని ఇదే స్ఫూర్తితో రానున్న సంవత్సరంలో కూడా మరింత రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతల పరిరక్షణ నేర నివారణ నేరచేదినే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగ 2024 సంవత్సరం లో విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో, జిల్లాలో జరిగిన కొన్ని సంఘటనలో త్వరితగతిన కేసులను ఛేదించి నిందితులను అరెస్ట్ చేసినందుకుగాను జగిత్యాల పట్టణ సీఐ వేణుగోపాల్, రూరల్ సీఐ కృష్ణారెడ్డి, ఎస్సై కిరణ్ కుమార్ లతోపాటు అధికారులకు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు,డిఎస్పి లు రవీంద్ర కుమార్, రాములు, రంగా రెడ్డి, డి సి ఆర్ బి, ఎస్బి ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, సి.ఐ లు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి, రవి, సురేష్, నిరంజన్ రెడ్డి, RI కిరణ్ కుమార్, ఎస్.ఐలు, డి సీ ఆర్ బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నానో ఎరువులతో మెరుగైన దిగుబడి

**- డి.ఏ.పి ద్రవణంతో విత్తన శుద్ధి - ఎకరానికి 2 నుండి 3 వేల రూ.లు ఆదా**
**- ఇండియా బీజ్ సహకారి సమితి చైర్మన్ యోగేంద్ర కుమార్**

**సూర్య-మానకొండూర్**

నానో ఎరువులను వాడటం వలన వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పాదకతను, నాణ్యత, మెరుగుపరుస్తుందని భారతీయ బీజ్ సహకారి సమితి లిమిటెడ్ చైర్మన్, ఇఫ్కో ఢిల్లీ మార్కెటింగ్ డైరెక్టర్ యోగేంద్ర కుమార్ అన్నారు.శనివారం మానకొండూరు మండల కేంద్రంలోని కె.ఎస్ కన్వెన్షన్ హాల్లో ఇఫ్కో నానో యూరియా, నానో డి ఏ పి ద్రవణాల ద్వారా జరిగే ఉపయోగాలపై విత్తన ఉత్పత్తి దారులకు, విత్తన ఆర్గనైజర్లకు, రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ బీజ్ సహకారి సమితి లిమిటెడ్ చైర్మన్, ఇఫ్కో ఢిల్లీ మార్కెటింగ్ డైరెక్టర్ యోగేంద్ర కుమార్,డిసిసిబి కరీంనగర్ చైర్మన్, కొండూరి రవీందర్ రావు హాజరై మాట్లాడారు. నానో డీఏపీ ద్రవణంతో విత్తన శుద్ధి వల్ల మెరుగైన అంకురోత్పత్తికి విస్తృతమైన వేరు పెరుగుదలకు సహకరిస్తుందన్నారు. నానో ఉత్పత్తులను వాడడం ద్వారా నేల




ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలిపారు గాలి నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందని నానో ఎరువులను బయో స్టిమ్యులెంట్స్, చాలా వ్యవసాయ రసాయనాలనులతో కల్పవచ్చని తెలిపారు. అతిగా రసాయన ఎరువులు వాడాల్సిన పని లేదన్నారు తెగులు వ్యాధి సంభవనీయతను తగ్గిస్తుందని వీటి ద్వారా విషాహితం పర్యావరణహితం చెప్పారు. నిలువ చేయడం రవాణా చేయడం కూడా సులభం అన్నారు.కొండూరి రవీందర్ రావు మాట్లాడుతూ రైతు నానో ఎరువులు వాడడం వల్ల భూమిలో జరిగే హానికారకమైన రసాయనాలను తొలగించడంతోపాటు మొక్కకు సంబంధించిన మంచి పోషకాలు అందించగలవని చెప్పారు.ఇఫ్కో వారు సహకార సంఘాలలో నానో ఎరువులు,డ్రోన్ సేవలు విరివిగా అందుబాటులో ఉంచేటట్టుగా ఏర్పాటు చేస్తున్నామని, రైతు సోదరులు సకాలంలో వీటిని ఉపయోగించుకొని లబ్ధి ఉండాలని తెలియజేశారు.కరీంనగర్ జిల్లా ఇఫ్కో మేనేజర్ బాలాజీ మాట్లాడుతూ రైతు సోదరులకు సంకటహరణ భీమా యోజన ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన రైతుకి రెండు లక్షల వరకు కూడా గరిష్టంగా ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేయగలమని దానికి ఎటువంటి రుసుము లేకుండా రైతులు సొసైటీ నందు తీసుకున్న రషీద్ ద్వారా ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోగలరు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సైంటిస్ట్ గోపీనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, రమణా రావు, తెలంగాణ రాష్ట్ర ఇఫ్కో సంస్థ మేనేజర్ ఎం.ఆర్.కృపాశంకర్,ఆయా సొసైటీల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,రాధా కిషన్ రావు,రైతులు తదితరులు ఉన్నారు.

# టీఎన్జీవోల వివిధ కమిటీల నూతన నియామకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

టీఎన్జీవుల సంఘ భవనంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాను సారం ఎన్జీవోల సంఘం కార్యదర్శి సంగెం లక్ష్మణరావు ఎన్నికల అధికారిగా కరీంనగర్ హెడ్ కోటర్ టౌన్ యూనిట్, చొప్పదండి తాలుకా ఎన్నికలను నిర్వహించారు. ప్రతి పదవికి సింగి ల్ నామినేషన్ రావడంతో ఎన్నికలను మొత్తము ఏకగ్రీవమైనట్టు కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి ఫలితాలు ప్రకటించారు.ఈ సందర్భంగా టిఎన్జీ వోల జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు ఎన్నికైన ప్రతి యూనిట్ సభ్యునికి శుభాకాంక్షలు తెలియాచేస్తూ ఎన్నికైన



సభ్యునికి శాలువా, పూల మాలతో సత్కరించడం జరిగింది. ఇది సర్వీస్ యూనియన్ అని ఎలాంటి లాభాబీక్ష లేకుండా సేవ చేసే వారి నాయకులవుతారని నాయకుడి కోసం ఎదురు చూడవలసిన అవసరం లేదని బాధ్యత తీసుకొని పని చేస్తే మనమే నాయకుల వుతామని ఆన్నారు. కరీంనగర్ టౌన్ యూనిట్ అధ్యక్షుడుగా మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్య దర్శిగా వెలిచాల సుమంత్ రావు అసోసియేట్ అధ్యక్షులుగా పత్తేం శ్రీనివాస్ కోశాధికారిగా సల్వాజి తిరుమలరావు ఎన్నికవ్వడం జరిగింది.ఈ విధంగా చొప్పదండి తాలూకా అధ్యక్షులుగా కామ సతీష్, కార్యదర్శిగా గిరిధర్ రావు, అసోసి యేట్ అధ్యక్షులుగా సత్యం, కోశాధికారిగా తిరుపతి ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీజీవో నాయకులు కాళిచరణ్, అరవింద్ రెడ్డి, టిఎన్జీవోల నాయకులు నరసింహ స్వామి, రవీందర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, హర్మీందర్ సింగ్, బిక్షపతి రాజేశ్వరరావు, శంకర్, పోలు కిషన్, కొండయ్య, శైలజ, రాధిక, లత, శారదా, రఘు, శ్రీనివాసరావు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొని ఇద్దరు యువకులు మృతి

**సూర్య ధర్మారం**




ధర్మారం మండలం బంజేరుపల్లి తండా బి గ్రామం వద్ద శుక్రవారం నాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందారు ధర్మారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రోజు రాత్రి బంజేరుపల్లి తండా బి గ్రామానికి చెందిన నున్నావత్ రాజశేఖర్ (27), భానోత్ సంతోష్ నాయక్(25) అను ఇద్దరూ వారి సొంత పనిమీద ధర్మారం వెళ్లి, తిరిగి వారి యొక్క బైక్ పైన గ్రామానికి వస్తుండగా బంజేరు పల్లి పెద్ద తండా దగ్గర హైవే పైన లారీ డ్రైవర్ మొహమ్మద్ ఫారూఖ్ ఖాన్ అను వ్యక్తి అతని యొక్క లారీని ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఎలాంటి సూచికలు లేకుండా నిలిపి ఉంచగా, ఇట్టి లారీని వెనుక నుండి బానోతు సంతోష్ నాయక్ నడుపుతున్న బైక్‌తో ఢీ కొనగా, సంతోష్ నాయక్ తలకి తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మరణించినాడు. బైక్ వెనకాల కూర్చున్న నున్నావత్ రాజశేఖర్‌కు కూడా ముఖంపైన గాయాలు కాగా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు అని రాజశేఖర్ భార్య సునీత దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించినట్లు ఎస్ ఐ లక్ష్మణ్ తెలిపారు.

## యువకుడి ఆత్మహత్య

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో కాశిరెడ్డి సాయికృష్ణ (22) అనే యువకుడు శనివారం ఇంట్లో మరుగుదొడ్డిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. సాయి కృష్ణ కు అనారోగ్యం ఉండడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తండ్రి రాజేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మల్కపేట లో పోలీస్ మీకోసం కార్యక్రమం

**- సీఐ జి వెంకటేశ్వర్లు**

**సూర్య కోనరావుపేట**



సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూ డయల్ 100పై అవగాహన కలిగి ఉండాలని చందుర్తి సిఐ జి వెంకటేశ్వర్లు అన్నారు. కోనరావుపేట మండలం మల్కపేట గ్రామం లో పోలీస్ మీకోసం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అపరిచితుల ద్వారా వచ్చే ఎస్ఎంఎస్, ఈమెయిల్స్, వాట్సాప్‌లో ద్వారా వచ్చే బ్లూ కలర్ లింకులను క్లిక్ చేస్తే మీ మొబైల్ లోని డాటా మొత్తం సైబర్ నేరగల చేతుల్లోకి పోతుందని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలన్నారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సీసీ కెమెరాల ఏర్పాటు,రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ఒకవేళ ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బంగారు స్వామి జన్మదిన వేడుకలు

**- కరిముల్లా షా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



డాక్టర్ బంగారు స్వామి జన్మదిన వేడుకలు ఘనంగా అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు రిషి కాన్వెంట్ స్కూల్ పిల్లలతో కలిసి కేక్ కట్ చేపించడం జరిగింది. అనంతరం విద్యార్థి విద్యార్థులకు చిన్న పిల్లలకు స్వీట్, చాక్లెట్లు ఇయ్యడం జరిగింది. హౌసింగ్ బోర్డు కాలనీలో వీర బ్రహ్మేంద్ర వృదురాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్యఅతిథిగా అరవింద్ పాల్గొనడం జరిగింది. అనంతరం బ్లాంకెట్లు పంచడం జరిగింది. తరువాత ఆయన అభిమానులు కరీంనగర్‌లోని ప్రఖ్యాత కరిముల్లా షా దర్గాను సందర్శించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అభిమానులు దర్గాలో చాదర్ సమర్పించి, దేశం, రాష్ట్ర అభివృద్ధి, డాక్టర్ బంగారు స్వామి ఆయురారోగ్యాలు, విజయాలు కొనసాగాలని ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో యూత కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ రహ్మాన్, లయన్ యూత వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ గఫార్, దర్గా నిర్వాహకులు సులేమాన్ మన్సూర్ తవక్కలి మొహమ్మద్ అమీర్, శ్రీపురం మనోజ్, గోపి, అతీఫ్, అబూద్, పలువురు విశిష్ట వ్యక్తులు, డాక్టర్ బంగారు స్వామి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను మరింత ప్రత్యేకంగా మార్చారు.